విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 05, జూలై 2023

దేశవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర-డోన్ : దేశవ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ భారత న్యాయవాదుల సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా భారత న్యాయ వాదుల సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు... డోన్ పట్టణంలో కోర్టు విధుల ను బహిష్కరించి, స్థానిక కోర్టు ఆవరణము నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి, గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలియజేశారు. డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రేగటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు జరుగుతు న్నాయని, న్యాయవాదుల దగ్గరకు సమస్యల మీద వచ్చిన సందర్భాలలో సలహాలు సూచనలను న్యాయవాదులు ఇస్తున్నారని కక్షతో న్యాయవాదుల పైన నిత్యం దాడులు చేయడం సరైన పద్ధతి కాదని వారన్నారు, దీనికి నిదర్శనమే సీనియర్ న్యాయవాది శీలం భాస్కర్ నాయుడు పై జరిగిన దాడి అని చెప్పవచ్చని అన్నారు. వెంటనే దేశ వ్యాప్తంగా న్యాయవాదుల రక్షణ చట్టని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు మాట్లాడుతూ 35సంవత్సరాలు నిండిన ప్రతి న్యాయవాదులు కూడా వెల్ఫేర్ ఫండ్‌కు అవకాశం కల్పించి వారిని ఆదుకోవాలన్నారు. డోన్ బార్ అసోసియేషన్ కార్యదర్శి శేషశైనారావు, భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డోన్ బార్ అసోసి యేషన్ ఉపాధ్యక్షులు పి.శివరామకృష్ణ, బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి, బి.బాల రంగడు, కోశాధికారి మంగమూరి శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాదులు ఎస్‌టి అరు ణ్, వేణుగోపాల్ గౌడ్, కానాల మహేష్, మాధవ కృష్ణారెడ్డి, బద్దల వెంకటేశ్వర్లు, సురేష్, సుబ్రహ్మణ్యం, జొన్నలగడ్డ శ్రీనివాస్, కురిమెట్ల నారాయణ, ,గార్లపాటి మద్దిలేటి స్వామి, రాఘవేంద్ర గౌడ్, జె. రవిమోహన్, కేజీ చంద్రశేఖర్, కవీశ్వరుడు, కే .గోపాల్, రాజేష్, హుస్సేన్, వంశి కృష్ణ, మీనిగా కుమారి, హీన, ఎస్. సైదాన్బి, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు తగ్గించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు తగ్గించాలని, శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పస్పిల్ మున్నా పేర్కొన్నారు. మంగళ వారం పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండడం వల్ల జగన్ రెడ్డి ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇస్తా అని ఎన్నికల్లో హామీ ఇచ్చి యువత చే ఓట్లు వేయించుకొని మోసం చేసినందుకు నిరసనగా శ్రీశైలం నియోజకవర్గ తెలుగుయువత, తెలుగునాడు విద్యార్థి సమాఖ్య తరపున నియోజకవర్గం లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఒక్కరోజు బంద్ కి పిలుపు ఇవ్వడం జరుగు తుందన్నారు. యాజమాన్యాలు, విద్యార్థు లు సహకరించాల్సిందిగా మనవి చేశారు. తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య ఉపాధ్యక్షుడు సయ్యద్ మునీర్, ఆత్మకూరు పట్టణ తెలుగుయువత నాయకులు షేక్.ఫరూక్ బాషా పాల్గొన్నారు.

దుర్వాసనతో హడలిపోతున్న కాలనీవాసులు

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని ముత్తలూరు గ్రామంలోని చాకలి కాలనీలో, మంచినీటిని సరఫరా చేసే ట్యాంకు సమీపంలో మురికి నీరు నిలువచేరి మురికికుంటను తలపిస్తుంది. రోజురోజుకు మురికి నీరు అధికంగా చేరి కుంటను తలపిస్తూ కాలనీలో దుర్వాసన వెదజల్లుతోందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని చాకలి వీధిలో నీరు చేరి అక్కడి నుండి పారెందుకు వీలు లేకపోవ డంతో నీరు అక్కడే నిలువచేరి రోజురోజుకు నీరు రంగు మారి దుర్వా సన వెదజల్లుతోందన్నారు. ఇలాగే మురికి నీరు కాలనీ లో ఉంటే కాలనీవాసులు విష జ్వరాల కు గురికాక తప్పదంటూ కాలనీవాసులు అంటున్నారు అధికారులు నిర్లక్ష్యం వీడి చర్యలు తీసుకొని మురికి నీరును పారేందుకు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మొద్దు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని ఎస్ పి జి పాలెం, కిషన్ సింగ్ వీది సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్ర మంలో ఎమ్మెల్యే శిల్పా చక్ర పాణి రెడ్డి మాట్లాడుతూ 11 రకాల సేవ లు సర్వీస్ ఛార్జీలు ఉచితంగా అందించనున్నామన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమ నిర్వహణ నాలుగు వారాలపాటు ఉంటుందన్నారు. క్యాంపుల్లో అన్ని రకాల వినతులు పరిష్కారానికి చర్యలు తీసుకునేల ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. వార్డు ప్రజలు దగ్గరి నుంచి వచ్చే వినతులు స్వయాన్న ఎమ్మెల్యే పరిశీలించి పరిష్కారం చేయాలని అధికారులు ఆదేశించారు. శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, టౌన్ మండల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ లు, మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డుఇన్చార్జులు, వార్డు నాయకులు, జేసిఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బం ది, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, ఎస్పీజీ పాలెం, కిషన్ సింగ్ వీధి సచివాలయ పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ అభివృద్ధియే వైయస్సార్ ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - నంద్యాల : మండలం అయ్యలూరు గ్రామంలో 121వ రోజు నంద్యాల సచివాలయ మండల కన్వీనర్ బసవేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి పాల్గొ న్నారు. గ్రామంలో గడపగడప తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్ధిదా రులకు అందించారు. ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? సిఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన వట్ల సంతోషంగా ఉన్నారా? లేదా? అని ప్రజలను ఆరా తీశారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభు త్వం పనిచేస్తుందని తెలిపారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే నాయకులు అప్పట్లో ఉండే వారని, ఇప్పుడు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం కోసం ప్రతి ఇంటికీ వస్తున్నామని తెలిపారు. సాగునీటి సంఘం అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ పుష్పలత, ఎంపీటీసీ రషీద్, వైస్ సర్పంచ్ శివలలిత, షఫీ, గ్రామ వైసిపి నాయకులు పరమేశ్వర్‌రెడ్డి అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చౌడేశ్వరి మాతకు వెండి కిరీటం విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లి : మండలం పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన చౌడేశ్వరి దేవికి అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన శ్రీ విష్ణు సిల్క్ హౌస్ చింత రామకృష్ణ భార్య లక్ష్మి చౌడేశ్వరి దేవికి 415 గ్రాముల వెండి కిరీటం (సుమారు 32000రు) ఆలయ కార్యనిర్వహణ అధికారి రామానుజన్, మాజీ చైర్మన్ పిఆర్ వెంకటేష్ రెడ్డికి అందించారు. దాతలకు ఆలయ అధికారులు కుంకుమ అర్చన చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉపాధి హామీ పనులకు వెళ్లి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మిడుతూరు : మండల పరిధిలోని తలముడిపి గ్రామానికి చెందిన తెలుగు కృష్ణమూర్తి కుమారుడు తెలుగు మధుశేఖర్ అనే వ్యక్తి ఉపాధి హామీ పనులకు వెళ్లి పనిచేస్తూ అస్వస్థకు గురయ్యాడు. గమనించిన ఉపాధి కూలీలు హుటాహుటిన మెరుగైన వైద్య కోసం మండల కేంద్రమైన మిడుతూరులోని కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ కు తీసుకెళ్లే లోపు ఆయన మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల పరిషత్ అధ్యక్షురాలు మల్లు వెంకటే శ్వరమ్మ ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తువ్వా శివరామ కృష్ణారెడ్డి, ఎంపీడీవో జి .నాగ శేషాచల రెడ్డి, ఉపాధి సిబ్బంది వైద్యశాలకు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం వారు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉపాధి హామీ పనులకు వెళ్లి మృతి చెందిన విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన కుటుంబ పరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

50 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మండలం బిల్లలాపురం

గ్రామానికి చెందిన వేముల కుటుంబానికి చెందిన రాముడు, కిట్టయ్య, వేముల స్వామి, తిరుపతి, ఇంద్ర, రామకృష్ణ, రమణ, హరి, శ్రీనివాసులు, రామచంద్రుడు 50కుటుంబాలకు చెందిన వారు మంగళవారం ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. వారిని ఎమ్మెల్యే పార్టీకండువాలు కప్పి సాధరంగా ఆహ్వానం పలికారు. బిల్లలాపురం గ్రామాభివృద్ధికి కృషిచే స్తామని, పార్టీ బలోపేతానికి అందరు పాటుపడాలని వారిని ఎమ్మెల్యే కోరారు. మాజీ మార్కెట్ చైర్మన్ సిద్ధం శివరాం, గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బిల్లలాపురం గ్రామా నికి చెందిన వేముల కుటుంబ సభ్యులు సొంతగూటికి రావడం సంతోషంగా ఉందన్నారు. వారికి తగిన గుర్తింపు కల్పిస్తామని, గ్రామాభివృద్ధికి తనవంతు కృషిచేస్తామన్నారు. పార్టీ చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలోకి తిరిగి రావడం శు భపరిణామమన్నారు. పార్టీ భలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి సీఎం కావడానికి స్థానికంగా తన విజయానికి కృషిచేయాలని వారిని కోరారు.

ఫిర్యాదులను సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా పరిష్కరించండి

విశాలాంధ్ర - నంద్యాల : అర్జీదారుడు రాష్ట్ర ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి ఎలాంటి సంతృప్తి పొందుతాడో అదే రీతిలో జగనన్న చెబుదాం కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తులను కూడ అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పారదర్శకంగా, నాణ్యతతో పరిష్కరించాలని ఐ.టి సెక్రటరీ, జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్ జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్షా కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పి కె. రఘువీర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.టి సెక్రటరీ, జెకెసి స్పెషల్ ఆఫీసర్ కోన శశిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చి సమస్యల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారన్నారు. సచివాలయ, మండల స్థాయి సిబ్బంది పనితీరు మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన రీతిలో సర్వీసులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 1902కి వచ్చే ఫిర్యాదుల విషయంలో ప్రభుత్వం అత్యంత శ్రద్ధ చూపిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ మే 9 నుంచి ఈ నెల 3వ తేదీ వరకు జగనన్నకు చెబుదాం 3,781 ఫిర్యాదులు వచ్చాయని, 58 శాతం ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని, ఇంకా 42 శాతం ఫిర్యాదుల పరిష్కారం వివిధ దశల్లో వుందని సంబంధిత సమాచారాన్ని శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, దాసు, వెంకటరెడ్డిలు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా ఘననివాళి అర్పించారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మోటారా ముడు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ సుబ్బ రాయుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షు డు భూముని శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య అధ్యక్షుడు వెంక టేశ్వర్లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యవాదులపై మూడేళ్లు ప్రత్యక్ష సాయుధ పోరాటం సాగించి తెలుగుజాతి పౌరుష ప్రతాపాలు ప్రపంచానికి చాటి చెప్పిన మన్య వీరుడు తెలుగు తల్లి ముద్దు బిడ్డ విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.

చాగలమర్రి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతరామరాజు జయం తి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి హెచ్‌ఎం కృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో అల్లూరి సీతరామరాజు 125 జయంతి సందర్భం గా సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు అల్లూరి సీతరామరాజు ధైర్యసాహసాలను, పోరాట పటిమను కొనియాడారు. ఉపాధ్యాయులు అంబటి బాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, హరిహరనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లి: అల్లూరి సీతారామరాజు భారతదేశ స్వాతంత్రం కోసం చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు కాలింగ రాముడు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భ ంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రాముడు మాట్లా డుతూ 27 ఏళ్ల వయసులోని బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారతదేశ స్వాతంత్ర కోసం పోరాడి అమరుడు దైనడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్, మనవరు, నాయక్, హెూటల్ రాముడు, బాబు పాల్గొన్నారు.

నందికొట్కూరు : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్ని రంగాల్లో రాణించాలని నందికొట్కూరు సబ్ జైల్ సూపరిడెంట్ టీ .మల్లయ్య ఖైదీలకు సూచించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సబ్ జైల్ కారాగారంలో ఖైదీల మధ్య అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూపరింటెండ్ మల్లయ్య ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం ఆంగ్లేయులను ఎదిరించి దేశం కోసం వీరోచితంగా పోరాడి తుపాకీ గుండ్లకు గుండెను అడ్డుపెట్టి వందేమాతరం అంటూ నేల కొరిగారన్నారు. ఆ మహనీయుడు త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. దేశ స్వాతంత్ర కోసం ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించారన్నారు. నేటి యువత మహనీ యుల ఆశయసాధనకు వారి బాటలో పయనించాలని దేశ పురోగా అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

పోలీసుల పహారాలో పర్యావరణం పై ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ సంబంధించి మైనింగ్ అను మతుల కొరకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభ పోలీసుల పహా లో ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం మండలంలోని గోరుమాంపల్లి గ్రామ సమీపం లో డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా కాలుష్య నియంత్రణ అధికారి మునిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సభను నిర్వహించారు. అడుగడుగునా పోలీసుల తనిఖీలు, నిఘాతో స్థానిక ప్రజలు బెంబేలెత్తారు. స్థానిక ప్రజల కంటే పోలీసు బలగాలే సభలో కనపడడం గమనార్హం. 395.15 హెక్టార్లలో మైనింగ్ నిర్వహించి సున్నపురాయి తీయడానికి నిర్వహించిన సభకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి నాతోపాటు ఆయా పార్టీ నాయకులు శ్రేణులు తరలి వచ్చారు. గోరుమానుపల్లి, పెట్నికోట తదితర గ్రామాల ప్రజలు అల్ట్రాటెక్ పరిశ్రమకు భూములు ఇచ్చి నాశనమయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు యాజమాన్యం ఉద్యోగాలు ఉపాధి కల్పించ కుండా స్థానికేతరులకు ప్రాధాన్యతను ఇస్తున్నదని అధికారుల ముందు గోడు వెళ్ళబోసుకున్నారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సభలో మాట్లాడుతూ పరిశ్రమ వస్తేనే ఉద్యోగాలు ఉపాధి లభించి గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు యాజమాన్యం ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించా లన్నారు. రైతు కుటుంబాలకు అన్యాయం చేస్తేఊరు కోబోమన్నారు. స్థానికయువతకు, మహిళలకు యాజమాన్యం తప్పకుండా ఉపాధి కల్పించాలన్నారు. పరిశ్రమ మైనింగ్ నిర్వహణకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలన్నారు. సభలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ యాజమాన్యం ఇచ్చిన వివరాలు సరిగా లేవని పర్యావరణ అనుమతులు ఇస్తే ప్రజలు నాశనమవుతారన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలు ఉపాధి ఇవ్వకుండా యాజమాన్యం మోసం చేస్తున్నదని అన్నారు. సిఎస్ఆర్ నిధులను ఆయా గ్రామాలలో వినియోగిం చడం లేదన్నారు. సభలోసర్పంచు రామాంజనేయులు, ఆయా పార్టీ నాయకు లు అంబటి గురువిరెడ్డి, మూలేరామేశ్వర్ రెడ్డి, పేరం సత్యనారాయణ రెడ్డి, పులి ప్రకాశ్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, కృష్ణ రంగారెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, జగన్, అమర్నాథ్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు.

విద్యను వ్యాపారం చేస్తున్న పాఠశాలల ఆగడాలను అడ్డుకోవాలి

విశాలాంధ్ర - గడివేముల : మండల కేంద్రంలోని సెయింట్ ఫాల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రభుత్వ నియమ, నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా ధనార్జన, దేయంగా పేద విద్యార్థుల తల్లిదండ్రులను మోసం



చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న సెయింట్ ఫాల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దక్క కుమార్, ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ సెయింట్ ఫాల్ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ అమ్ముతున్నారు. అదేవిధంగా ప్రైవేట్ మెటీరియల్స్ ని ప్రైవేట్ నోట్ బుక్స్ ని పాఠశాల ఆవరణంలో ఎక్కువ మొత్తంలో ఉంచుకొని అమ్మడం జరుగుతుంది . యూనిఫామ్, టై, బెల్టు, నోట్ బుక్స్ అక్కడే కొనాలని హుకుం జారీచేస్తున్నారు. విద్యను వ్యాపారం చేస్తూ విద్యాలయాలను కిరాణా కొట్టులుగా మారుస్తు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను ఎక్కువ ధరకు అమ్ముతూ అక్రమంగా వసూలు చేస్తున్న ఘనత సెయింట్ ఫాల్ పాఠశాల యాజమాన్యానికి చెల్లుతుందని తెలిపారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మొద్దునిద్ర వీడి సెయింట్ ఫాల్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు తల్లిదండ్రులు తో మమేకమై ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, రాజు, అభి ఐసా నాయకులు దావీదు, సంతోష్, సూర్య, కిరణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - వెలుగోడు : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శిల్పా చక్ర పాణి రెడ్డి అన్నారు. వెలుగోడు మండలం బోయరేవుల గ్రామం లోని సచివాల యంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 11రకాల సేవలు సర్వీస్ ఛార్జీలు లేకుండా ఉచితంగా జగనన్న సురక్ష కార్యక్రమంలో మన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు, వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహణ నాలుగు వారాలు పాటు ఉంటుందని అన్నారు. వెలుగోడు మండల అధికారులు, ప్రజాప్రతి నిధులు వెలుగోడు మండల నాయకులు, కార్యకర్తలు సచివాలయ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : మండలంలోని పేరాయి పల్లె, గోపాలపురం గ్రామ సచివాల యాల పరిధిలో మంగళ వారం జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీవో మహబూబ్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం కింద ప్రతి ఒక్కరికి ఉచితంగా కుల, నివాస, ఆదాయ, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని కావలసినవారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజీవ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసింహ, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తుల పట్ల నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర - డోన్ : చేతివృత్తుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతగదని చేతి వృత్తిదారుల జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తుదారులను పట్టించుకోవడం లేదన్నారు. దీంతో చేతివృత్తి దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. చేతి వృత్తి దారులను ఆదుకోవాలని కోరుతూ నంద్యాల పట్టణంలో గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం(స్వామి రెడ్డి భవన్) లో జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేతి వృత్తి దారుల సమాఖ్య ఎపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే. రామాంజనేయులు, సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎన్. రంగనాయుడు పాల్గొంటారన్నారు. సమావేశం అత్యంత ప్రాధాన్యత గలది గా భావించి జిల్లా సమితి సభ్యులందరు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఉద్యోగాల రావు పోరాడి సాధించుకుందాం

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని కోరుతూ జులై 6న రాష్ట్ర వ్యాప్తంగా ఎఐవైఎఫ్ తలపెట్టిన కలెక్టరెట్ ధర్నాలో భాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత పెద్ద ఎత్తున తరలి రావాలని ధర్నాకు సంబంది ంచిన వాల్ పోస్టర్లను ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాముడు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రాథమిక పరీక్షల్లో అర్హత సాధించిన పోలీస్ కానిస్టేబుల్, ఎసై అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని, పశు సంవర్ధక శాఖలో యానిమల్ హస్బెండరి అసిస్టెంట్ ఉద్యోగాలు భర్తీ చేయాలనీ, ఎపిపిఎస్సి గ్రూప్ 1, 2, 4తో పాటు వివిధ శాఖలోని ఖాళీలను భర్తీ చేయాలనీ, గ్రామ వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 20వేల ఉద్యోగాలను భర్తీ చేయాలనీ, కళాశాలల, విశ్వావిద్యాలయాల పోస్టులను భర్తీ చేయాలనీ, మెగా డిఎస్సి విడుదల చేసి ఖాళీగా ఉన్న 55వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధనకోసం ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో జులై 6న తలపెట్టిన మహా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎఐవైఎఫ్ నంద్యాల పట్టణ కార్యదర్శి విష్ణు, నాయకులు శశి, రవి, రామాంజి, చైతన్య, వెంకటేష్, మరియు నిరుద్యోగులు పాల్గొన్నారు.

వంగవీటి మోహనరంగా జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - అవుకు : అవుకు బలిజ సంఘం ప్రెసిడెంట్ కునుకుంట్ల రామన్న గారి ఆదేశాల మేరకు కాపు బలిజ ఆశాజ్యోతి ప్రజల కోసం తన ప్రాణాన్ని లెక్కచేయకుండా ప్రాణాన్ని అర్పించిన మహానుభావుడు వంగవీటి మోహన్ రంగా 76వ జన్మదిన వేడుకలను అవుకు బలిజ సంఘం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా వంగవీటి మోహన్ రంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అవుకు బలిజ సంఘం ఆఫీసులో రంగా చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించి, అవుకు గవర్నమెంట్ హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేయడం అదేవిధంగా అవుకు గవర్నమెంట్ హాస్టల్లో 4 ఫ్యాన్లు పంపిణీ చేసి పిల్లలతో కలిసి కేక్ కటింగ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో అవుకు బలిజ సంఘం సెక్రటరీ దంతెల రమణ, జాయింట్ సెక్రెటరీ రమణ, ట్రెజరీ జక్కా మధు, కాపు సంక్షేమ శాఖ నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు గుర్రాల రామాంజనేయులు సైనిక దళం కన్వీనర్ గాజుల కృష్ణ కుమార్ గౌరవ అధ్యక్షులు మామిళ్ల సుబ్బన్న, కాపు సంక్షేమ యువసేన జనరల్ సెక్రెటరీ కునుకుంట్ల హరి మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వార్డు మెంబర్స్ పాల్గొనడం జరిగింది.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. చాగలమర్రి పట్టణంలోని 3 వ సచివాలయం పరధిలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాని ని వైసీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి బాబులాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఎంపిపి వీరభద్రుడు, కార్యకర్తలు, అభిమానులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల గురించి వివరించి, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోహె ల్, వైస్ ఎంపిపి రఫి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, వైసీపీ నాయకులు గేట్లమాబు, ఎంపిటీసిలు ఫయాజ్, లక్ష్మిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జిగ్గి గారి ఇబ్రహీం, బ్రాందీన్, నారా ఓబులేసు, ఇబ్రహీం, షబ్బీర్, ఖాధర్‌బాష బ్రాందీన్ సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, ఖదీర్, జల్సా గౌస్, అబ్దుల్లా, మాబుసున్న, బబ్లూ, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, తహసీల్దారు సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూబ్ దౌలా, డిటి విజయ్ కుమార్, ఈఓఆర్‌డి సుదర్శన్ రావు, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, షఫివుల్లా, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 05, జూలై 2023

హంద్రీ కాలువకు జమ్ము పోటు

విశాలాంధ్ర - దేవనకొండ : మండలంలో హంద్రీనీవా పిల్ల కాలువలలో జమ్ము ఏపు గా పెరిగింది. గత ఏడాది కాలువలలో నీరు ఎక్కువ కాలం పారడంతో జమ్మి కాలువలో పూర్తిగా నిండిపోయి దాదాపు 5అడుగుల ఎత్తు వరకు పెరిగింది. ఈ ఏడాది కాలువలకు నీటిని వదిలితే నీరు సక్రమంగా వచ్చే పరిస్థితి లేదు. కొన్ని ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం ద్వారా కాలువలలో ఉన్న జమ్మును తొలగించడం జరిగింది. ప్రధాన కాలువతో పాటు పిల్ల కాలువలలో జమ్ము తొలగించక అలాగే ఉంది.ఇలాగే ఉంటే నీరు సక్రమంగా వెళ్లే పరిస్థితి లేదు. అధికారులు స్పందించి హంద్రీ కాలువలలో ఉన్న జమ్మును తొలగించాలని కాలువ కింద రైతులు కోరుతున్నారు.

ధర్నాను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నిరుద్యోగ యువతి,యువకుల్లారా ఉద్యోగాల సాధనకు రండి !కదిలిరండి! జూలై 6న కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఎదురుగా జరగనున్న ధర్నాను విజయవంతం చేద్దామని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు కారుమంచిలు పిలుపునిచ్చారు. ధర్నా వాల్ పోస్టర్లను మంగళవారం స్థానిక సి ఆర్ భవన్ నందు వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు కారుమంచిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలని భర్తీ చేయాలన్నారు. ఫిలిమ్స్ పరీక్షలో అర్హత సాధించిన ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకి ఫిజికల్ టెస్టు నిర్వహించాలన్నారు పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న యానిమల్ హస్బండరి అసిస్టెంట్ ఉద్యోగాలను భర్తీ భర్తీ చేయాలని, గ్రామ సచివాలయాల్లో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 20వేల పోస్టులు భర్తీ చేయాలన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 50వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని కళాశాలలో యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. జిల్లాల విభజన నేపథ్యంలో పెరిగిన రెవెన్యూ డివిజన్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను గ్రూప్ 1,2 ద్వారా వెంటనే భర్తీ చేయాలని వయోపరిమితిని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సమితి పిలుపుమేరకు జులై 6వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ధర్నాను విజయవంతం చేయాలని వారు నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బీసన్న నగర నాయకులు కృష్ణ,చంటి, రామచంద్రుడు, హుస్సేన్ భాష బాలకృష్ణ, మహబూబ్ బాషా, నబి, కుమార్ రాజా, రాంబాబు, మధు,సురేష్ కుమార్, రామకృష్ణ, జిలాన్ భాష పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పత్తికొండ : న్యాయవాదులు ఎదుర్కొం టున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఏఎల్ జిల్లా అధ్య క్షులు ఎన్.కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది ఎల్లారెడ్డిలు డిమాండ్ చేశారు. ఐఏఎల్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మంగళవారం పత్తికొండలో జూనియర్ సివిల్ కోర్టు ముందు న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ 10లక్షల రూపాయలకు పెంచి, 35సంవత్సరాలు నిండిన న్యాయవాదులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశా రు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలుమంజూరు చేయాలని, కోర్టు ప్రాంగణం నందు న్యాయ వాదులకు, కక్షిదారు లకు మంచినీటి సౌకర్యం, పార్కింగ్, క్యాంటీన్ సదుపా యాలు కల్పించాలన్నారు. న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని, వెల్ఫేర్ ఫండ్ గ్రాంట్ కు ఇవ్వవలసిన 75 కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు చంద్రశేఖర్ నాయుడు, గోపాల్ రెడ్డి, దామోదర ఆచారి, మధుబాబు, నెట్టేకల్,అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

కర్నూలు లీగల్ : న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని

కోరుతూ మంగళవాకం ఐఏఎల్ రాష్ట్ర పిలుపు మేరకు కర్నూల్ బార్ అసోసియేషన్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి జిల్లా కోశాధికారి పి. దస్తగిరి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే రంగనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్ మాట్లాడుతూ న్యాయవాదులకు వెల్ఫేర్ ఫండ్ 10 లక్షల రూపాయలు పెంచాలని, నామినేట్ ప్రకారం ఇండ్లు నిర్మించి న్యాయవాదుల కాలనీ ఏర్పాటు చేయాలి, 100 కోట్లు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కరోనా కాలంలో 25 కోట్లు మాత్రమే న్యాయవాదులకు విడుదల చేశారని మిగతా 75 కోట్లు న్యాయవాదులకు వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, చనిపోయిన న్యాయవాదులకు 30 కోట్ల రూపాయలను మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు ప్రతినెల 5000 రూపాయలు స్టైఫండ్ వెంటనే పెండింగ్ లేకుండా విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. 60 సంవత్సరాలు దాటిన న్యాయవాదులు అందరికీ పింఛన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు .న్యాయవాదుల పైన దాడులు మరియు హత్యలు జరుగుతున్నయని న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు .లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు కరీం, షఫీ, రాజేష్, బల్గర్ హుస్సేన్, రామకృష్ణ, ఈరన్న, కేశవ్, శ్రీనివాసులు, చంద్రశేఖర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కరుణించవయ్యా వాన దేవుడా

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభమై రోజులు గడుస్తున్నప్పటికీ వరుణ దేవుడు కరు ణించకపోవడంతో వివిధ గ్రామాల్లో వెలిసిన దేవాలయాల్లో దేవుళ్ళ విగ్రహాలకు రైతులు భజనలు, జలాభిషేకం, పాలాభి షేకాలు పలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నరు. వర్షదేవుడు కరుణించవయ్యా అంటూ అల్వారి మఠం మహర్షి విజయ్ కుమార్ స్వామి తండ్రి కీర్తిశేషులు మఠం సిద్ధ లింగయ్య స్వామినీ స్మరిస్తూ ఈనెల 15న సంతపేటలో వెలసిననాగ లింగేశ్వరుడికి రుద్రాభిషేకం,సహస్రఘటికాభిషేకం నిర్వ హిస్తున్నట్లు మహర్షి విజయ్ కుమార్ స్వామీ మంగళవారం విశాలాంధ్ర విలేకరితో మాట్లాడారు.అదే రోజు పేట వీర భద్ర స్వామికి, జగద్గురువులు,ఆదిగురువులు,రేణుక చార్యుల పంచలోహ విగ్రహానికి పంచామ్రుతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.శోభకృత నామ సంవత్సర, ఆషాడ మాసం,ఉత్తరాయణం బహుళత్రా యోద శి(శనిత్రయోదశి) మాస్ శివరాత్రి రోజు మృగశిరా నక్షత్ర ప్రయుక్త శుభ సమయం మధ్యాహ్నం గం,,3:10లకు రుద్రాభిషేకం,సహస్ర ఘటికాభిషేకం,మహా మంగళహారతి నిర్వహించడం జరుగుతుందని, శివుడికి జలదార సమర్పి ంచేవారు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా వంగవీటి మోహన రంగ జయంతి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మండపంలో మంగళవారం శ్రీవంగవీటి మోహన రంగ76వ జయంతి వేడుకలు కాపు బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలు లేసిన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు కరణం రంగస్వామి చందం మల్లికార్జున మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా జీవిత విశేషాలు లక్ష్యాలు తెలియజేయడం జరిగింది.వంగవీటి రంగా ఒక కాపులకే కాకుండా ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీల కోసం పోరాడిన వ్యక్తని కొనియాడారు.ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని మరియు భవిష్యత్ తరాలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు లక్ష్మన్న,కాపునాడు జిల్లా అధ్యక్షులు భీమలింగప్ప,ట్రెజరీ శ్రీనివాసులు,నాగరాజు,గోపాలకృష్ణ, సతీష్, మల్లారెడ్డి,శ్రీధర్,చైతన్య, రాయల్, శ్రీనీత్,మాణిక్ రెడ్డి,వెంకటరమణ, శేషన్న,క్రాంతి కుమార్,పాల్ రంగన్న,కాంకర్డ్ శీన తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - ఆస్పరి : తెలంగాణ ప్రభుత్వ తరహాలో ఏపీ ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేల ప్రకారం సాగు పెట్టుబడి సహాయం ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అంగడి వీరేష్ లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఆస్పరి, కైరిప్పల గ్రామ సచివాలయాల కేంద్రాల ముందు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలను నిర్వహించారు. మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా రైతులు అప్పుల్లో కూరుకుపోయారని, సకాలంలో వర్షాలు కురవక, ప్రకృతి సహకరించక, పంటలు దిగుబడి లేక పండించిన పంటలకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర ఇవ్వక ప్రతి సంవత్సరం రైతు నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఉపకరణాలు 90శాతం సబ్సిడీతో అందించాలన్నారు. కేరళ తరహా చట్టం తేవాలని, 50 సంవత్సరాలు పైబడిన రైతుకు ప్రతినెల పింఛన్ ఇవ్వాలని డిమాండ్లతో జూన్ 26 నుండి జులై 31 వరకు జరుగు దశలవారి కార్యక్రమాలను ప్రతి రైతు భాగస్వామ్యం అయ్యి విజయవంతం చేయాలని కోరారు. ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఉరుకుందప్ప, సీపీఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, హమాలి సంఘం అధ్యక్షులు హనుమంతు, సంజీవ్, బజారి, జైపాల్, కిష్టప్ప, మహానంది, రంగన్న, శరవన్న, హనుమంతు, శ్రీనివాసులు, హుస్సేనమ్మ, పాల్గొన్నారు.

దేవనకొండ : 2022 పంటల భీమా పథకంలో దేవనకొండ మండలానికి తీవ్రఅన్యాయం జరిగిందని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యం. జగదీష్ అన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం ఎదుట ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ కార్యక్రమనికి మండల కార్యదర్శి శివశంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్లో అతివృష్టి, అనావృష్టి ల ఏర్పడి మొదట రెండు మాసాలు వర్షాలు కురవలేదని, సెప్టెంబర్ అక్టోబర్ నెలలో అధిక వర్షాలు కురవడం వల్ల రైతు రెండు విధాల నష్టపోవడం జరిగిందని. మొదట వర్షాలు కురవక మొక్కలు ఎదుగుదలలేక చెట్టుకు అరకొర కాపు పట్టడం జరిగిందని,అనంతరం కురిసిన అధిక వర్షాల వల్ల చెట్టుకు కాసిన అరకొర కాయలు కూడా కుళ్లిపోయి, రాలిపోయాయని దీనివల్ల రైతు సాగు చేసిన పంటలు ఉల్లి,మిర్చి,వేరుశనగ,పత్తి, కంది తదితర పంటలన్నీ కాపులేక దిగుబడి రాలేదన్నారు. రైతులు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులన్నీ బూడిదలో పోసిన పన్నీరుగా మారిందన్నారు. భారీగా పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టే పరిస్థితి రైతులకు లేదని ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంతో ఆశతో ఉన్న రైతుకు నిరాశ మిగిలిందన్నారు. నష్టపోయిన పంట పొలాలన్నీ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం పరిశీలించిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని రైతు భావించాడని కానీ నేడు పంటల బీమా అర్హుల జాబితా చూసిన రైతులు తీవ్ర నిరాశ నెలకొందన్నారు. ఎకరాకి రెండు బస్తాలు కూడా పండని వేరుశనగ పంటకు ఎకరానికి పంటల బీమా ద్వారా ప్రభుత్వం రూ. వేయి మాత్రమే చెల్లించి, పత్తి, మిర్చి కంది తదితర పంటలకు ఇన్సూరెన్స్ ఇవ్వకుండా ప్రభుత్వం కుట్ర చేస్తుందని దీనివల్ల రైతు మరింత నష్టపోతాడన్నారు.వాతావరణ పరిస్థితులు అనుకూలించక, ప్రభుత్వాలు అనుగ్రహించక రైతుకు ఆత్మహత్యలే శరన్నమనే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పంటల బీమా పథకం అన్ని పంటలకు వర్తింపజేసి ఎకరానికి రూ.10వేలు చొప్పున రైతులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఏఓ సురేష్ బాబుకు వినతిపత్రం ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ మండల అధ్యక్షులు ఇబ్రహీం, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, తుకారం, బుసల నాగరాజు, ఎం రాజు, శ్రీనివాస్ శెట్టి, తాశాల లాలు, కిష్టప్ప, రంగస్వామి, బేతపల్లి తిమ్మయ్య, తిక్కయ్య, హనుమంతు, సుధాకర్, కుంకనూరు వీరేష్, బండపల్లి నాగేష్ , తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో గోనెగండ్ల మండల పరిధిలోని అల్వాల గ్రామ సచివాలయం దగ్గర ధర్నా కార్యక్రమం చేవట్టడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి నాగప్ప రైతు సంఘం కార్యదర్శి హనుమంతు లు వారు మాట్లాడుతూ అధికార వైసీపీ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విమర్శించారు .2022 ఖరీఫ్ సీజన్లో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద ఎకరాకు 2000 రూపాయలు ఇవ్వడం చాలా అవహస్యం చేసిందని విమర్శించారు. లక్షల్లో పెట్టుబడి పెట్టిన రైతులకు మొండి చేయి చూపిందని రైతుల మీద దగాకూరు విధానాలను అవలంబించి రైతులను బిచ్చగాళ్ల కంటే అధ్వానంగా మార్చిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో గోపాల్ ఈరన్న బడే సాబ్ రాముడు రామలింగడు వెంకటేష్ శ్రీనివాసులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద : జిల్లాలోని రైతులు కౌలు రైతుల అన్ని రకాల వ్యవసాయ పంట రుణాల పొందిన బ్యాంకు రుణాలను రెండున్నర లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి కే తిమ్మయ్య డిమాండ్ చేశారు. ఎల్లార్తి ,చిన్న హ్యాట ,హొళగుంద ,సమ్మత గిరి ,సులువాయి గ్రామ సచివాలయం ముందు ఆందోళన చేసి అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కైలు రైతు సంఘం కార్యదర్శి కే తిమ్మయ్య మాట్లాడుతూ రైతులు కౌలు రైతులందరికీ 90 శాతం సబ్సిడీతో అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులు వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించే ప్రతిపాదన నాన్ని వెంటనే విరమించుకోవాలని కోరారు. రైతులకు 12 గంటలపాటు ఉచిత విద్యుత్ అందించాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేరళ రాష్ట్రంలో ప్రతి రైతుకు రుణ ఉపశమనం చట్టం ద్వారా 50 సంవత్సరాలు పైబడిన రైతు కౌలు రైతులకు ప్రతినెల పదివేల రూపాయలు పింఛన్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు..రైతు, కౌలు రైతులకు అన్ని విధాల ఆదుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి హెరాతూరప్ప మండల సహకార దర్శులు పెద్దహ్యాట మారెప్ప ,బి రంగన్న, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు శివ, రైతు సంఘం నాయకుడు మౌలాసాబ్ ,మౌనిష్ ఆచారి ,రవికుమార్, సిద్ధప్ప, కాకి సీతయ్య ,మంగమ్మ ,రైతులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హలులో అల్లూరి సీతారామరాజు గారి 125 వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు గారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పూలమాలవేసి పుష్పాంజలి అర్పించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ మన్యం వీరుడైన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకొని దేశ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. అల్లూరి సీతారామరాజు చరిత్రను విద్యార్థులు అంతా తప్పకుండా తెలుసుకోవాలని, అల్లూరు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో అందరూ పైకి ఎదగాలన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి యస్ శ్రీనివాస కుమార్, వెంకటలక్ష్మి, అధికారులు ప్రజా సంఘాల ప్రతినిధులు లంబాడీ పోరాట సంఘం నాయకులు అర్ కైలాస్ నాయక్,లంబాడీ సంఘ రాష్ట్ర నాయకులు యోగేష్ నాయక్,చంద్రప్ప, వై హెచ్ ఎరుకల రాజు, సాయిప్రసాద్,వివిధ కులసంఘల నాయకులు తదతరులు పాల్గొన్నారు.

పత్తికొండ : యువతకు స్ఫూర్తిదాయకం అల్లూరి సీతారామరాజు అని ఉమ్మడి కర్నూలు జిల్లా సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్ప, సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ అన్నారు. మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా నాయకులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాట మార్గాన్ని ఎంపిక చేసుకొని అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారి వెన్నులో వణుకు పుట్టించారని పేర్కొన్నారు. నేటి తరం యువత అల్లూరి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షు లు పెద్దయ్య, మండల కార్యదర్శి విజయ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, నాగేంద్రయ్య, నాయకులు లక్ష్మీ నరసయ్య, ఉరుకుందు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు మంగళవారం ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భీమేష్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అంజిత్ గౌడ్ మాట్లాడుతూ దేశ సంపదను దోచుకునేందుకు వచ్చిన బ్రిటిష్ దోపిడీదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అంటూ కొనియాడారు. భారతదేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ పాలకులు తరిమికొట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చిన ఘనత అల్లూరికి దక్కుతుందన్నారు. అల్లూరి ఆశ సాధన కోసం నేటి యువత కృషి చేయాలని ఆకాంక్షించారు. దేశాన్ని కుల మతాల పేరుతో సర్వనాశనం చేస్తున్న నేటి పాలకులపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లింగప్ప,నరసింహులు,బాలు, మహదేవ్ ఉన్నారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : కర్నూల్ ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం,కర్నూల్ మదర్ తెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ ఎడ్యుకేషన్ అండ్ కళాశాలలో స్టూడెంట్స్‌కు ట్రాఫిక్ నియమాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం మాట్లాడుతూ పిల్లలకు ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం చేసి లైసెన్స్ లేని విద్యార్థులకు వాహనాలు నడపరాదని ఏదైనా యాక్సిడెంట్ చేస్తే ఏ - 1, ముద్దాయిగా పోలీస్ కేసులో ఇరుకుంటారని పోలీస్ కేసులలో ఉన్న స్టూడెంట్స్కు ఎలాంటి గవర్నమెంట్ ఉద్యోగాలు రావన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు, పాటిస్తూ ట్రాఫిక్ రూల్స్ పాటించవలసినదిగా స్టూడెంట్స్కు తెలియజేశారు ,స్నేక్ డ్రైవింగ్ ,రాంగ్ రూటు, సెల్ ఫోన్ డ్రైవింగ్ , త్రిబుల్ రైడింగ్ మరియు అతివేగంగా వాహనాలను నడవడం చేయకూడదని, ఇన్సూరెన్స్ లేని ఎలాంటి వాహనాలు కూడా నడప రాదని, హేలిమెంట్ ధరించి వాహనంలో నడపాలన్నారు. పాద చారులు ఎక్కడ పడితే అక్కడ రోడ్డు క్రాస్ చేయకూడదని జీబ్రా లైన్స్ దగ్గరే రోడ్స్ క్రాస్ చేయాలి అని, ఎలా బడితే అలా వానాలను రోడ్లపై పార్కింగ్ చేయరాదని పార్కింగ్ ప్లేస్‌లుల్ల మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం మరియు కాలేజీ మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూములను పరిశీలించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద వయా హెబ్బటం ధనాపురం రోడ్డు మరమ్మత్తు కోసం భూ సేకరణ చేపట్టడానికి మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ భూములను పరిశీలించారు .భూసేకరణకు భూములు ఇచ్చే రైతులతో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ చర్చించారు .రోడ్డు మరమ్మతుకు భూములను సేకరిస్తే వాటికి భూ పరిహారం మంజూరు చేస్తామన్నారు .రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు .సబ్ కలెక్టర్ వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ దినోజ్ కుమార్ ,మండల సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వో ప్రహల్లాద ,వీఆర్ఏలు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో తాగునీటి వసతి

విశాలాంధ్ర, - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన ఉన్న అంగన్వాడీ కేంద్రం బి2 నందు చిన్నారులకు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు తాగునీటి వసతి ఏర్పాటు చేశారు. తాగునీటి కోసం చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రామాంజనేయులు మంగళవారం అంగన్వాడీ కేంద్రంలో మంచి నీటి కొళాయిని సర్పంచ్ ప్రారంభించారు. చిన్నారులకు తాగునీటి సమస్య తీర్చించినందుకు అంగన్వాడీ కార్యకర్త థెరీసమ్మ, సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర -పెద్దకడుబూరు : జగనన్న సురక్ష ద్వారా పేద ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న తుంబలం గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఎవరికైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు అందలేకపోతే జగనన్న సురక్ష కార్యక్రమంలో తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం వాలంటీర్లు ఇచ్చిన టోకెన్ల ఆధారంగా కుల, ఆదాయ, జనన, మరణ తదితర ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బడెమ్మ, ఈఓఆర్డి జనార్దన్, ఆర్ ఐ మహేష్, సొసైటీ అధ్యక్షులు రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, గొర్రెల ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ కె యల్లప్ప అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రిష్ణగిరి : పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మరింత భరోసా కల్పించిందని మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిట్యాల ,పోతుగల్లు గ్రామాల్లో జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు 11 రకాల సర్టిఫికెట్లు గ్రామంలోనే అందించడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. పేదల పక్షాన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నిష్పక్షపాతంగా పనిచేస్తూ ముందుకెళ్తుందన్నారు. ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి తన సమస్యలుగా భావించి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు మేలు చేస్తుందన్నారు. చిట్యాల పోతుగల్లు గ్రామాల్లో కుల, ఆదాయ ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ మోహన్ దాస్, తహశీల్దార్ పురుషోత్తం, ఎంపీడీవో విశ్వమోహన్ ,విఆర్వో అయ్యన్న ,వెంకటేష్, నారాయణ గ్రామ సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద: మండలంలోని ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తహశీల్దార్ హుసేన్ సాబ్ మాట్లాడుతూపేదవాళ్ళు పేద లబ్ధిదారులు ఎవరు కూడా ఏ పథకం దూరం కాకూడదు అనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమం నికి మంచి సంకల్పం తో శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యమంత్రి జగనన్న అధికారం లోవచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రములో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని అన్నారు .లబ్ధిదారులకు అడంగల్ ,కుల, కుటుంబ ధృవపత్రాల సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్ డి చంద్రమౌళీశ్వర గౌడ్కార్యదర్శి మొహమ్మద్ షాఫి గ్రామ రెవిన్యూ అధికారి ప్రహ్లాద వైకాపా నాయకుడు ఎస్కే గిరిసచివాలయం సిబ్బంది ప్రజలులబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.